రాగం :    తాళం :    గానం :

రచన : కలగ కృష్ణమోహన్    సంగీతం : కె. రామాచారి

# 60. మరల ఏనాటికి

ప|| మరల ఏనాటికి తిరిగి ఈనాటికీ
ఆమనీ నీకు తీరిక దొరికిందా
నీవు వస్తావనీ ఎదురుచూస్తానని
ఆమనీ నీకు ఈ పని తెలిపిందా ||మరల ఏనాటికి||

చ||1 ఎలా చెప్పమంటావూ కాలమెలా గడిచిందో
ఎటువంటి జ్ఞాపకాల జాడలు విడిచిందో
అయినా ఒకసారైనా ఏదో వీలు చేసుకుని
వస్తావని చూస్తుంటే మళ్ళీ ఇన్నాళ్ళకా ||మరల ఏనాటికి||

చ||2 నీవూ ఈ కాలంతో చేతులు కలిపావా
నీ మనసుకు హృదయానికి దూరం పెరిగిందా
కబురైనా లేనిదే నీ ఆచూకీ తెలియదే
ఏ మూలో గుండెల్లో ఆశ మిణుకుమంటుంటే ||మరల ఏనాటికి||

LITTLE MUSICIANS ACADEMY